

బంగారమ్మపాలెం గ్రామాన్ని సందర్శించిన అనకాపల్లి ఎస్పీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో నావెల్ బేస్ నిర్మాణం ప్రాంతమైన బంగారమ్మ పాలెం గ్రామాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆయన గ్రామాన్ని నిర్మాణం సంబంధించి సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్పి మోహన్, నక్కపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. రామకృష్ణ, ఎస్సై విభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పశు గణన కార్యక్రమం ప్రారంభం

కలెక్టర్ విజయక్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: జిల్లాలో నేటినుండి పశు గణన కార్యక్రమం నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయ చాంబరులో శుక్రవారం జరిగిన సమావేశంలో పశు గణన గోడ పత్రిక, గణన కిట్లను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 21వ జాతీయ పశు గణన ప్రక్రియ కింద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నాలుగు నెలలలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 24 గ్రామీణ మండలాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లోనూ పశు గణన చేపడతామన్నారు. జిల్లా లోని ప్రతి ఇంటిని సందర్శించి, వాళ్ల పరిధిలోని గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు తదితర 16 రకాల పశువులు, జీవాల సంఖ్య లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్టు వివరించారు. జిల్లాలో అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28 వరకు జరిగే ఈ పశు గణన కార్యక్రమం కొరకు 294 ఎన్యుమరేటర్లు, 59 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. గణనకర్తలకు (ఎన్యుమరేట్లకు) ప్రజలు సహకరించి కచ్చితమైన వివరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.బి. రామ మోహనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులుగా ఎంపీ సీఎం రమేష్



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీల్లో రాష్ట్రానికి చెందిన పలువురు ఎంపీలకు చోటు లభించిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులుగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ నియమితులయ్యారు. కేంద్ర హెూం శాఖ సంప్ర దింపుల కమిటీకి చైర్మన్గా అమిత్ షా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో సహాయ మంత్రులు తో పాటు 15 మంది లోక్సభ, 13మంది రాజ్యసభ, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు గా ఉంటారు అని కేంద్రం నుండి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.దీనిపై సీ.ఎం రమేష్ స్పందిస్తూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో కీలకమైన రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా , పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా ఇప్పుడు హోంశాఖ సంప్రదింపులో కమిటీలో సభ్యునిగా తనను నియమించినందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్ షా కి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తనను నమ్మి గురుతరమైన బాధ్యతలు అప్పగిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.అదేవిధంగా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాల్లో పశుగణన ప్రారంభం

విశాలాంధ్ర-కేకోటపాడు: రైతు కుటుంబాలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని మరింత మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి గ్రామాల్లో పశుగణనను ప్రారంభించారు. ఈ పశుగణన కార్యక్రమాన్ని సహాయ సంచాలకులు దినేష్ కుమార్ పైడం పేట గ్రామంలో సర్పంచ్ రాఘవ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ ఆవులు గేదెలు గొర్రెలు మేకలు, పందులు, కోళ్లతో సహా 16 రకాల పెంపుడు జంతువుల సమాచారాన్ని సేకరిస్తారని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా తమ శాఖకు చెందిన సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పశుగణన సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని అన్నారు. పశుగణన పూర్తయిన ఇంటితలుపు పై స్టిక్కర్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 లోపు సేకరణ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిపై ఫోక్సో నమోదు చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లాలోని ఎలమంచిలి రూరల్ లైన్ కొత్తూరు న్యూ లైఫ్ హాస్టల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలిని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. స్థానిక దొడ్డ రామానాయుడు భవనంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ. 9 వ తరగతి చదువుతున్న బాలికపై లైంగిక వేధింపులు గురి చేయడం అత్యంత దారుణమైన చర్యని బాలికల హాస్టల్ లో పురుషులు ఉండకూడదని అలాంటిది పురుషులు హాస్టల్స్ లో ఉంటూ విద్యార్థినీలు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలికలు వసతి గృహాలో ఉంటున్న పురుషులను వెంటనే వారిని తొలగించాలని , ఫోక్స్ కేసు నమోదు చేసినప్పటికీ మిగతా బాలికల నుండి ఇబ్బంది లేదని వెంటనే నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదన్నారు. దీనివలన విద్యార్థినికి విద్యార్థిని కుటుంబానికి హాని ఉంటుందని వారిని భయపెట్టి సాక్ష్యం తారుమర్రు చేసే ప్రయత్నం జరుగుతాయని ,హెూంమంత్రి వంగలపూడి అనిత సొంత జిల్లాలో ఇటువంటి ఘటనలు జరగడం సిగ్గుచేటని ఈ నెల 14న కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు పోలీసులు విచారణ లో పురోగతి లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పోలీసులు తొందరగా విచారణ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉంది. లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులు ఐక్యం చేసి పోరాటానికి సిద్ధమవుతావని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కె .అర్జున్, ఎస్ .ప్రసాద్, వి.నాగేష్ పాల్గొన్నారు.

హెచ్ఎంలకు అవగాహన

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో గురువారం నక్కపల్లి ఏంఆర్సిలో మండలంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకి ఎంఈఓ లు ఎం.నరేష్, వి నూకరాజు ప్రశాన్త్ అప్ యొక్క ఇంపార్టెన్స్ ని అప్ లో ఏ విధంగా స్క్రీనింగ్ చేయాలి వివరించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల గోడిచర్ల ప్రత్యేక విద్యను బోదించే ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ ప్రశాన్త్ అప్ కోసం ప్రధానోపాధ్యాయులు ఏవిధంగా లాగిన్ అవాలి ఉపాధ్యాయులు ఏ విధంగా స్క్రీనింగ్ చేయాలి స్క్రీనింగ్ చేయటం ద్వారా విద్యార్థులలో ఉన్న అభ్యసన లోపల్ని తెలుసుకోవటంకు ఈ అప్ అంతగానో ఉపాధ్యాయలకి ఉపయోగ పడ్తుంది అని యాస్మీన్ వివరించారు

ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

విశాలాంధ్ర-యలమంచిలి : యల్ఐసి ఆఫ్ ఇండియా ఏజెంట్స్ శుక్రవారం యల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఎల్ ఐఏఎఫ్ఐ యూనిట్ యలమంచిలి (69వై) పిలుస్తుంది రా..! కదిలి రా...! అంటూ ధర్నా నిర్వహించారు. కార్పొరేషన్ లో కొన్ని డిమాండ్ కోసం ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఐఏఎఫ్ఐ యూనిట్ యలమంచిలి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లా బ్యాక్ క్లాస్ పాలసీలపై జి.ఎస్.టి లు రద్దు చేయాలి, పాత పద్ధతులనే కొనసాగించాలని, పాలసీల పై బోనస్ లు పెంచాలని అన్నారు. అలాగే అన్ని పాలసీలపై ఏజెంట్స్ యొక్క రాబడులను ఇంతకు ముందు లాగునే ఉంచాలని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న ఒక లక్ష రూపాయల నుంచి పాలసీలు మరలా అమలు చేయాలని తెలిపారు. ఇంకా అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎఫ్ఐ యూనిట్ యలమంచిలి ప్రముఖ నాయకులు పిఎస్. నారాయణ, ఆర్. దేవుళ్ళు, జి. ఏసుదాస్, టి. శ్రీను, ఎస్. ఈశ్వరరావు, ఎం ఏ. నాయుడు, జె.వి. శాస్త్రీ, ఏఎంఎస్ ఈశ్వరరావు, యోగా మాస్టర్ రాము, టీవీఎస్. ప్రకాష్, డి. అప్పారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: జాతీయ రహదారిపై మండలంలోని పి.ఎల్. పురం జంక్షన్ వద్ద మార్కెట్ యార్డ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు వయస్సు 55 సంవత్సరాలు కలిగి ఉందని, అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. మృతుడు ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

నేటి నుండి టిడిపి సభ్యత్వం నమోదు

మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్

విశాలాంధ్ర-నక్కపల్లి: నేటి నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ టి శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సభ్యత్వాలను శనివారం నుండి నిర్వహిస్తున్నామని ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

చోరీల నివారణకు ప్రత్యేక చర్యలు

- చోరీసొత్తు రికవరీ శాతం పై ప్రత్యేక దృష్టి

-ఎస్పి తుహీన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: లిదొంగతానాలను అరికట్టేందుకు చోరీ సొత్తు రికవరీ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశించారు.సీ.సీ.ఎస్ పోలీసులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరవాడ లో జరిగిన ఏటీఎం దొంగతనం లో నిందితులు వాడినట్లు అనుమానిస్తున్న వాహనం కేరళ రాష్ట్రం, త్రిశూర్ లో ఇదే రకమైన నేరంలో పట్టుబడిన నిందితుల వాహనంతో సరిపోలడంతో పీ.టీ వారెంట్ పై నిందితుల్ని ఇక్కడికి తీసుకుని వచ్చి విచారించలన్నారు. జిల్లాలో జరుగుతున్న దొంగతనాలు ఏ విధంగా జరుగుతున్నది తెలుసుకుని, చేయవలసిన కార్యాచరణ గూర్చి అధికారులకు సూచనలు చేశారు. ఎస్సై ల నేతృత్వంలో క్రైమ్ టీం లను ఏర్పాటు చేసి, దొంగతనల్లో పోగొట్టుకున్న ఆస్తి రికవరీ శాతాన్ని పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాత్రి పగలు గస్తీలను ముమ్మరం చేయాలన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంతో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను తనిఖీలు చేయాలన్నారు. జైలు నుండి విడుదలైన నిందితుల కదలికలపై నిఘా కొనసాగించాలని, సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులతో మాట్లాడి నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఊర్లకు వెళ్లే వారు తమ ఇంటిని ఎల్.హెచ్.ఎం.ఎస్లు పెట్టుకోవడం ద్వారా పోలీసులు పర్యవేక్షించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. బైట ఊర్లకు వెళ్లే వారు ఇంటి లో విలువైన బంగారం, నగదు తదితర బ్యాంక్ లాకర్ లో పెట్టుకొనే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనుమానస్పద వ్యక్తుల కదలికలను పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, సీ.సీ.ఎస్ ఎస్సైలు రమేష్, సత్యనారాయణ, ప్రసాద్, ఫణిదాసు ఇతర సీ.సీ.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెగాస్టార్ ఫ్యాన్ చిత్రం పోస్టల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనకాపల్లి: మెగాస్టార్ చిరంజీవి మీద ఉన్న అభిమానంతో అల్లు శ్రీరాముల నాయుడు నిర్మాణ సారధ్యంలో మెగాస్టార్ వీరాభిమాని కిరణ్ వారియర్ నూతన దర్శకత్వంలో హీరోగా లుక్స్ రాజ్ హీరోయిన్ గా సోన్ రెడ్డి, సై ప్రేమ్ సూర్య, జబర్దస్త్ అప్పారావు నటీనటులుగా నటించిన చిత్రం మెగాస్టార్ ఫ్యాన్ పోస్టర్ ను మెగాస్టార్ చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ అధ్యక్షులు మెగా అభిమానులు శ్రీరామదాసు గోవింద, గల్లా కొండలరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, మళ్ళ శ్రీను, బొడ్డేడ మురళి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.మన అనకాపల్లి వర్ధమాన రచయిత బిఆర్టి కాలనీ వాని విల్లూరి నవీన్ చాలా చక్కటి ఐటెం సాంగ్ ఈ చిత్రంలో రాశారని భవిష్యత్తులో మరెన్నో చిత్రాల్లో నవీన్ పాటలు రాయాలని మెగా అభిమానులు అందరూ కోరారు.శ్రీరామదాసు గోవింద మాట్లాడుతూ .తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎన్టీ రామారావు ఒక కొన్నైతే అక్కినేని నాగేశ్వరావు మరో కొన్ను అనుకుంటూ ఉన్న రోజుల్లో ఒక మెరుపులా మెరిసిన ధ్రువతార మెగాస్టార్ చిరంజీవి అని మెగాస్టార్ ఫ్యాన్స్ చిత్రానికి సహకరించిన క్రాంతి పిక్చర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని గోవిందా అన్నారు.కొండలరావు మాట్లాడుతూ. అనకాపల్లిలో సినిమా రిలీజ్ రోజున ఒక పండగ వాతావరణం ఉండే విధంగా మెగా అభిమానులు అందరూ థియేటర్కు వచ్చి సినిమా చూడాలని కొండలరావు కోరారు.బొడ్డేడ శ్రీనివాసరావు మాట్లాడుతూ . మెగాస్టార్ చిరంజీవి మీద అభిమానంతో సినిమా తీసిన దర్శకుడు కిరణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మళ్ళ శ్రీను మాట్లాడుతూ. భారతీయ చలనచిత్ర ఇండస్ట్రీలో చిరంజీవిది ఒక ఉన్నత స్థానమని మళ్ళ శ్రీను అన్నారు. బొడ్డేడ మురళి మాట్లాడుతూ. నేను చిరంజీవి మెగా వీరాభిమానినని ఒక చిరంజీవి అభిమాని తన సొంత డబ్బులతో ఆయన మీద ఉన్న అభిమానంతో ఈ మెగాస్టార్ ఫ్యాన్ సినిమా తెరకెక్కించడం జరిగిందని ఈ సినిమాని మెగా కాంపౌండ్ వీరాభిమానులు అందరూ తప్పకుండా థియేటర్ కి వెళ్లి చూసి ఈ సినిమాను గొప్ప విజయవంతం చేయాలని మురళి కోరారు. కార్యక్రమంలో షేక్ మదర్ ,పెతకం శెట్టి రమణబాబు ,వరహాలు పాల్గొన్నారు.

పరవాడ పంచాయతీలో బదిలీ(ల)లు

విశాలాంధ్ర-పరవాడ: పంచాయతీరాజ్ శాఖలో ఇటీవల నిర్వహించిన గ్రామ సచివాలయాలు, పంచాయతీల సిబ్బందికి నిర్వహించిన బదిలీల ప్రక్రియ మహా ప్రహసనంగా సాగింది. పేరుకే బదిలీలు ఎక్కడివారక్కడే అన్న రీతిగా సాగిన బదిలీలు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేస్తానని బహిరంగంగానే ప్రకటనలు గుప్పిస్తున్న మంత్రి పవన్ కళ్యాణ్ మాటలు ఇక్కడ నీటి మూటలుగా మారిపోయాయి. ఇక్కడ పంచాయతీలో జరిగిన బదిలీలు ప్రతిపక్ష నేతలకు విమర్శనాస్త్రాలను ఇచ్చాయి. బదిలీల నిబంధనలను తు.చ.తప్పకుండా పాటించాల్సిన జిల్లా పంచాయతీ అధికారి రాజకీయ సిఫార్సులు ఆధారంగా చేసిన బదిలీలు మ్యూచివల్ బదిలీలుగా మారిపోయాయి. పరవాడ గ్రామ సచివాలయం ఒకటో సిబ్బందిని ముగ్గురిని అదే గ్రామ సచివాలయం రెండుకు బదిలీ చేశారు. రెండో సచివాలయం సిబ్బందిని ముగ్గురిని ఒకటికి బదిలీ చేశారు. అంటే పేరుకే బదిలీ కానీ ఒకటి సిబ్బందిని రెండుకు రెండు సిబ్బందిని ఒకటికి మార్చారు. అంటే మ్యూచివల్ బదిలీలు చేశారన్నమాట. ఇది నిబంధనలకు విరుద్ధం అయినా జిల్లా పంచాయతీ అధికారి ఒ.కె. చెప్పేశారు. అలాగే పరవాడ గ్రేడ్%-%1 పంచాయతీ కార్యదర్శిని చీపురుపల్లికి అక్కడి కార్యదర్శిని పరవాడకు బదిలీ చేశారు. ఇది కూడా మ్యూచివల్ కిందకే వస్తుంది. అయినా అంతటితో ఆగకుండా ఇప్పుడు ఆరోగ్య కారణాలు, రిటైర్మెంట్ గడువు చూపుతూ డిప్యూటేషన్ యత్నాలు జిల్లా పంచాయతీ అధికారి వద్ద ప్రారంభించారు. పరవాడ పంచాయతీ కార్యదర్శి ఇక్కడ దీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఎన్నికల సమయంలో సయితం పంచాయతీల విస్తరణాధికారి ఇన్చార్జ్గా వ్యవహరిస్తూ ఎన్నికల విధులంటూ బదిలీనుంచి తప్పించుకున్నారు. ఇప్పుడు మ్యూచివల్ ట్రాన్స్ఫర్తో ఆగకుండా డిప్యూటేషన్పై తిరిగి పరవాడ వచ్చేందుకు యత్నించడం విమర్శలకు తావిస్తుంది. దీంతో పరవాడ బదిలీల పంచాయతీని ఆ శాఖా మంత్రి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రజా దర్బార్కు చేరింది. పంచాయతీరాజ్ కమిషనర్కు ఫిర్యాదులు సయితం చేసేందుకు ప్రజా సంఘాలు, ప్రతిపక్ష కార్యకర్తలు సిద్ధమయ్యారు. పోలీసు అధికారుల బదిలీలలో తమ మాటకు విలువివ్వలేదన్న కోపంతో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తన గన్మేన్లను వెనుక్కు పంపి నిరసన వ్యక్తం చేశారు. ఇది కాస్త పెను ప్రకంపనలు నియోజకవర్గంలో సృష్టించింది. అయితే ఇప్పుడు పరవాడలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీల విషయంలో స్పందించక పోవడం వెనుకున్న రహస్యమేమిటో అర్థం కావడం లేదు. మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి బదిలీలపై విచారణ జరిపిస్తే రాజకీయ సిఫార్సులతో జరిగిన బదిలీలా లేక అధికారుల ఇష్టారాజ్యంగా సాగిన బదిలీలా అన్న విషయం బహిర్గతమవుతుంది.

షరతులు లేకుండా గ్యాస్ పంపిణీ చేయాలి ...

విశాలాంధ్ర-నక్కపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఈ నెల 29 నుండి ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తామని ప్రకటించారు దీనిని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో 48 గంటలు,పట్టణ ప్రాంతాల్లో 24 గంటలకు గ్యాస్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తారని అయితే గ్యాస్ సరఫరా అయిన వెంటనే లబ్ధిదారులే గ్యాస్ ధర గ్యాస్ సరఫరా చేసిన ఏజెన్సీలకు చెల్లించాలని ప్రభుత్వం చెప్పడం భావ్యం కాదన్నారు,గ్యాస్ సరఫరా అనంతరం 48 గంటల తర్వాత లబ్ధి దారులు ఎకౌంటు లో సబ్సిడీ నగదు జమ అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. లబ్ధిదార్లు ముందు నగదు చెల్లించే పద్ధతి లేకుండా నేరుగా ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేసే ఏజెన్సీ లకు లబ్ధి దారులు తరుపున నగదు చెల్లింపులు ప్రభుత్వమే చేయాలని కోరుతున్నాము. పేదలకు ఇబ్బందులు కలిగించే నిభందనలు వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాము, ఎటువంటి షరతులు లేకుండా అర్హులందరికీ ఉచిత గ్యాస్ పథకం అమలు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం.రాజేష్,నాయకులు ఎం. రమణ, కె. నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ కొమ్మోజు కి యంగ్ ఇండియన్ జాతీయస్థాయి సేవా పురస్కారం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని టి.సిరసపల్లి గ్రామానికి చెందిన కొమ్మోజు గణేష్కు యంగ్ ఇండియన్ జాతీయ స్థాయి పరిష్కారం లభించింది.నిరంతర్ సేవ ఫౌండేషన్ .స్థాపించి వాలంటీర్లు, రక్తదాతలు సహకారంతో రక్తదాన కార్యక్రమాల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విశిష్ట అవగాహన సదస్సులను గణేష్ కొమ్మోజు నిర్వహిస్తున్నారు. చిన్నవయస్సులోనే రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో సకలంలో రక్తాన్ని ఏర్పటుచేయడం, కరోనా సమయం నుండి ఆహార పంపిణీ, ఉచిత మందుల పంపిణీ, ఉచిత ఆక్సిజన్ సిలిండెర్స్ సర్వీస్, ఉచిత మెగా వైద్య శిబిరాలు, వైద్య చికిత్సలు,యచకులకు, వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ ప్రతి ఏటా సామాజిక సేవలో ప్రతిభ కనబరచిన వారికి అందిస్తున్న యంగ్ ఇండియన్ సేవా పురస్కారానికి గణేష్ కొమ్మోజు ని ఎంపిక చేశామని యంగ్ ఇండియన్ జాతీయ అధ్యక్షులు జెబి బాలు ప్రకటించారని తెలిపారు. ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ లో ఎన్కౌంటర్ స్పెషలిస్ట్, తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ ఎన్ బీరప్ప, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జె.బి. బాలు చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర చెస్ పోటీలకు ఎంపికైన మౌనికను అభినందనలు

విశాలాంధ్ర -మునగపాక: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఆడారి మౌనిక అన్నపూర్ణ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైంది.ఈనెల 27,28,29 తేదీల్లో బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలో మౌనిక పాల్గొననుంది.మౌనిక మంచి ఫలితం సాధించి మునగపాక గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్,పాఠశాల చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు,మునగపాక గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్మూర్తి, విల్లూరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -మాడుగుల: అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపిడిఒ కే.అప్పారావు అన్నారు. మాడుగుల మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుండి నాలుగు నెలల పాటు అఖిలభారత పశుగణన కార్యక్రమం జరుగుతుందని మాడుగుల ఎంపీడీవో కొంకి అప్పారావు అన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో మాడుగుల ఏరియా పశు వైద్యశాల ఏరియా సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు ఆధ్వర్యంలో పశుగణన వివరాలు తెలియజేసే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇంటింటికి వచ్చి పశువుల వివరాలు సేకరించి అధికారులకు తెలియజేస్తారని, ఆ వివరాలు ద్వారా పశువర్ధక శాఖ సంబంధించి పశువుల మందులు వ్యాక్సిన్ అవసరమైన వివరాలు అందిస్తారని ఆయన వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఇంటి యాజమానులను వారి దగ్గర ఉన్న పశువులు గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు వంటి జీవాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులు అందించాలని కోరారు.

అధిక ధరలను ఆరికట్టాలి...

తగ్గించిన పాల ధరలను వెంటనే పెంచాలి : సీపీఎం

విశాలాంధ్ర-చోడవరం: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను ఆరికట్టాలని, విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధరను వెంటనే పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాధం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం మండల కార్యదర్శి బిటి దొర అధ్యక్షతన జరిగింది అనంతరం వారు మాట్లాడారు,నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పోయాయని సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై నవంబరు 1 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా అందోళన చేయాలని పార్టీ శ్రేనులకు పిలుపు నిచ్చారు అదేవిధంగా,విశాఖ డెయిరీ యాజమాన్యం పాల ఉత్పత్తి దార్లనుండి సేకరిస్తున్న పాల ధరలను తగ్గించడం అన్యా యమన్నారు,నేడువ్యవసాయ రంగం లాభ సాటిగా లేక పోవడం వలన ఉత్తరాంధ్ర జిల్లాలోని సుమారు 3 లక్షల మంది రైతులు పాడి పై ఆధార పడి ఆవులను మేపు కొని తమకుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు ఈరోజు డెయిరీ ఇస్తున్న ధర ఏమాత్రం గిట్టుబాటుగా లేదన్నారు. కనీసంగా ఆవుపాలకు లీటరకు 50 రూపాయలు,గేదె పాలకు లీటరకు 100 రూపాయలు ఇవ్వాలి.కానీ విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవు పాలుకి లీటరుకు మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. పశు పోషణ వ్యయం విఫరీతంగా పెరిగి నప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలు పెంచకుండా ధరలను, తగ్గించడం దుర్మార్గ మన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతులతో సంప్ర దించకుండా ఏకపక్షంగా పాల సేకరణ ధర తగ్గించడం సరికాదని తెలిపారు గత రెండేళ్ళుగా పాడి రైతులకు బోనస్ ఇవ్వ కుండా తీవ్ర ద్రోహం చేసిందని తెలిపారు.వెంటనే విశాఖ డెయిరీ యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసు కొని తగ్గించిన ఆవు పాల ధరను పునరుద్దరించక పోతే పాడి రైతులను సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు అదేవిధంగా నిత్యావసర వస్తువులు ధరలు వీపరీతంగా పెరిగి పోయాయని దీనిపై ప్రజల ను కూడా గట్టి ఆందోళన చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో జె,సన్నిబాబు మూలగుమ్మి ఎర్రునాయుడు షేక్ అప్పాజి సిహెచ్ దేముడు కె ఈశ్వరావు వి దొంగబాబు జె ఈశ్వరావు డి దాసు జె పోతురాజు తదితరులు పాల్గొన్నారు.